**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**తేదీ : 17.11.2015**
**విజయవాడ**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : వరదలు – సహాయక చర్యలు తీసుకోవాలని కోరుట.**

గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలో చాలా పెద్ద నష్టం జరిగింది. ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో నష్టం తీవ్రంగా వుంది. ఇళ్ళు పడిపోయి, ఇళ్ళలోనికి నీళ్ళు వచ్చి పనులు లేని పేదలకు తక్షణం కుటుంబానికి 35 కిలోల చొప్పున బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేయాలని కోరుతున్నాము. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం జరిపి సహాయక చర్యలపై చర్చించి అందరి సహకారం తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

నెల్లూరు నగరంలో పేదలు నివశించే 60–70కాలనీలు నీట మునిగాయి. ఇళ్ళు కూలిపోయి, ఇళ్ళలోకి నీళ్ళు వచ్చి పేదలు నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో 100 చెరువులకు గండ్లు పడ్డాయి. చిల్లకూరు, మనుబోలు, వెంకటాచలం మండలాలలో 5వేల ఎకరాలలోని రొయ్యల చెరువులు మునిగి పోయాయి. దాదాపు రూ.400కోట్లు నష్టం జరిగినట్లు అంచనా.

50 గ్రామాలలోని చేనేత కుటుంబాల ఇళ్ళలోకి నీరు చేరి మగ్గాలు, నూలు తడిసి పాడయిపోయాయి. వారి జీవనోపాధి కోల్పోయారు. అరటి, తమలపాకు, బొప్పాయి తోటలు, వరినారు మళ్ళు బాగా దెబ్బతిన్నాయి. పేద రైతులు బాగా నష్ట పోయారు.

గూడూరు ప్రాంతంలో జాతీయ రహదారికి గండ్లు పడి ట్రాఫిక్ అంతరాయాలు కలిగాయి. గూడూరు పట్టణంలో కూడా ఇళ్ళలోకి నీరు వచ్చి ప్రజలు ఇళ్ళ కప్పులపై వున్నారు.

ఈ పరిస్థితులలో పేద ప్రజలకు బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేయాలి. తక్షణ అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి